

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510


**ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపిన వీఆర్‌ఏలు**



2లో


Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 272 | పేజీలు - 08 | వెల - 05/- | సోమవారం 28-09-2026


## సిరిసిల్ల సమస్యలపై కేటీఆర్ లేఖ



2

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనకు ముందు కేటీఆర్ బహిరంగ లేఖ
- 8 వేల ఎకరాల భూమి ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు తేదీలను ప్రకటించాలని నిలదీత

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్ల తర్వాత తొలిసారిగా సిరిసిల్ల నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నలతో స్వాగతం పలికారు.

## విజయవాడలో సచివాలయ ఉద్యోగుల ఆందోళనతో ఉద్రిక్తత.

**లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని ఉద్యోగుల స్పష్టీకరణ**





- విజయవాడలో సచివాలయ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత
- ధర్నా చౌక్‌కు వెళ్లకుండా ఉద్యోగులను అడ్డుకున్న పోలీసులు, పలువురి అరెస్ట్
- ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డీఎస్‌బీవీ స్వామి హామీ
- రాజకీయ లబ్ధి కోసమే కొందరు ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆరోపణ

తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు విజయవాడలో చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. వేలాదిగా తరలివచ్చిన ఉద్యోగులను పోలీసులు అడ్డుకోవడంతో ధర్నా చౌక్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలపై ప్రభుత్వం స్పందిస్తూ, ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చింది. ఆదివారం ఉదయం, రాష్ట్ర నలుమూలల నుంచి సచివాలయ మిగతాది 2లో

## రక్షణ రంగంలో భారత్ దూకుడు



**'మేక్ ఇన్ ఇండియా'తో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి సాధించాలని పిలుపు**

- భవిష్యత్ యుద్ధాలు టెక్నాలజీ ఆధారితంగానే ఉంటాయన్న రాజ్‌నాథ్
- 5వ తరం యుద్ధాలకు భారత్ సిద్ధమవుతోందన్న రక్షణ మంత్రి
- రక్షణ రంగంలో కీలకమైన నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టామని వెల్లడి

చిన్న స్క్రూల నుంచి చిప్స్, పూర్తిస్థాయి ఆయుధ వ్యవస్థల వరకు అన్నీ దేశంలోనే తయారు చేయడం ద్వారా భారత్ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని సాధిస్తుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. దేశం ప్రస్తుతం అదే దిశగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఈరోజు జరిగిన 'ఎన్డీటీవీ' డిఫెన్స్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ, 'మేక్ ఇన్ ఇండియా' విధానం వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించారు. "మన సిద్ధాంతం చాలా సులభం. ఇక్కడ తయారు చేయగలిగిన వస్తువును బయట నుంచి ఎందుకు కొనుగోలు చేయాలి? దీన్నే మనం స్వావలంబన అంటాం. చిప్స్ నుంచి నౌకల వరకు, స్క్రూల నుంచి సంపూర్ణ ఆయుధ వ్యవస్థల వరకు దేశీయంగా తయారుచేయడం ద్వారానే వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి సాధ్యమవుతుంది" అని రాజ్‌నాథ్ సింగ్ నొక్కిచెప్పారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ సన్నద్ధతపై మాట్లాడుతూ, రక్షణ రంగంలో ఇప్పటికే కీలకమైన, నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టామని తెలిపారు. "మేము కేవలం ప్రస్తుత అవసరాలను తీర్చడానికే పరిమితం కాలేదు. స్వావలంబన, భవిష్యత్ లక్ష్యాలతో ముందుకు వెళుతున్నాం. రక్షణ రంగం వేగం పుంజుకుంది" అని ఆయన వివరించారు. టెలికాం రంగంలో 2జీ నుంచి 5జీకి మారిన వృద్ధిని మిగతాది 2లో

## కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం.


**స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా విశాఖలో ఎన్డీఏ సమన్వయ సమావేశం**



- కూటమి పార్టీల మధ్య సమన్వయం ఉండాలన్న పల్లా
- గ్రామస్థాయి నుంచి కలిసికట్టుగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం
- అనుకూలమైన అభ్యర్థులను గుర్తించాలని సమావేశంలో కీలక నిర్ణయం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి కార్యాచరణను ముమ్మరం చేసింది. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సమన్వయం సాధించి, సమష్టిగా ముందుకు సాగేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చించేందుకు విశాఖలో కీలక సమావేశం జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నగరంలోని టీడీపీ జోనల్ కార్యాలయంలో ఈ భేటీని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి పార్టీల శ్రేణుల మధ్య సమన్వయమే విజయానికి అత్యంత కీలకమని స్పష్టం చేశారు.

మిగతాది 2లో




2

## రేపటి నుంచి బ్యాంకులు బంద్..

- సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె
- 5 రోజుల పని వారం, పెన్షన్ తదితర డిమాండ్లతో సమ్మెకు పిలుపు
- ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో నిలిచిపోనున్న నగదు, చెక్ సేవలు
- యూపీఐ, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలకు అంతరాయం ఉండదు

దేశవ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారులకు ఇది ముఖ్యమైన సమాచారం. 'యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్' (యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మూడు రోజుల పాటు సమ్మెకు దిగుతున్నాయి. సెప్టెంబర్ 28 (సోమవారం) నుంచి సెప్టెంబర్

## తమిళనాడులో ఆర్టీఐపై కీలక మార్పు!



*-తమిళనాడులో కీలకమైన పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) విభాగానికి ఆర్టీఐ నుంచి మినహాయింపు*

- ఇంటెలిజెన్స్, భద్రతా సంస్థగా వర్గీకరిస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్
- సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం ఈ వివాదాస్పద నిర్ణయం తీసుకుంది
- మత ఘర్షణలు, కస్టడీ మరణాల సమాచారంపై ఇకపై గోప్యత
- ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 24(4) కింద మినహాయింపు ఉత్తర్వులు జారీ

తమిళనాడులో ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన పబ్లిక్ (శాంతిభద్రతలు) విభాగాన్ని సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం-2005 పరిధి నుంచి మినహాయించింది. ఈ శాఖను "ఇంటెలిజెన్స్ మరియు సెక్యూరిటీ ఆర్గనైజేషన్" (గూఢచార, భద్రతా సంస్థ)గా వర్గీకరిస్తూ అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రంలో పారదర్శకత, మిగతాది 2లో



2

## డిజిటల్ పాలనకు జాతీయ పురస్కారం.


- ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్‌కు జాతీయ స్థాయిలో గోల్డ్ అవార్డు
- రెండు విభాగాల అధికారులను ప్రత్యేకంగా అభినందించిన సీఎం చంద్రబాబు
- డిజిటల్ పాలనలో ఏపీ ప్రగతికి ఇది నిదర్శనమని వ్యాఖ్య
- అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రచారానికి దక్కిన ప్రతిష్ఠాత్మక గుర్తింపు

డిజిటల్ పాలన, సాంకేతిక ఆవిష్కరణలలో ఆంధ్రప్రదేశ్ మరోసారి జాతీయ స్థాయిలో తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రానికి చెందిన రెండు కీలక ప్రభుత్వ విభాగాలకు

## పల్లె పండుగకు భారీ ఏర్పాట్లు

**నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటన**

- ఈ నెల 29న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు
- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే
- సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు




రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది.

## భారత రైల్వేలో కొత్త శకం..

**దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలును ప్రారంభించిన అమిత్ షా**

- దేశంలో తొలిసారిగా పరుగులు తీసిన ఎల్ఎన్‌జీ రైలు
- సబర్మతిలో ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా
- డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించే టెక్నాలజీ
- భారీగా ఆదా కానున్న ఇంధన ఖర్చు, తగ్గనున్న కాలుష్యం

2




భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలిసారిగా ద్రవీకృత సహజ వాయువు (రాచీ+) ఇంధనంతో నడిచే రైలును కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆదివారం సబర్మతిలో జెండా ఊపి ప్రారంభించారు.

# భారత రైల్వేలో కొత్త శకం..

## దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలును ప్రారంభించిన అమిత్ షా

గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆదివారం సబర్మతిలో జెండా ఊపి ప్రారంభించారు. రైల్వే కార్యకలాపాల్లో డీజిల్‌కు




ప్రత్యామ్నాయంగా ఎల్ఎన్‌జీ వాడకానికి ఈ కార్యక్రమం శ్రీకారం చుట్టింది.
సాంప్రదాయ డీజిల్ ఇంధనంపై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఇందుకోసం డ్రైవింగ్ పవర్ కార్స్ (ఌజ) ఇంజిన్లను డీజిల్-ప్లస్-ఎల్ఎన్‌జీ డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్‌గా అభివృద్ధి చేశారు. సబర్మతి ఇంటిగ్రేటెడ్ కోచింగ్ డిపోలో 1,400 హార్స్‌పవర్ సామర్థ్యం గల రెండు డీపీసీలను ఈ కొత్త విధానానికి మార్చారు. ఈ టెక్నాలజీ పనితీరును నిర్ధారించుకునేందుకు, మార్పిడి చేసిన రెండు డీపీసీలపై 2,000 కిలోమీటర్లకు పైగా ఫీల్డ్ ట్రయల్స్ విజయవంతంగా పూర్తి చేశారు.
రైల్వే శాఖ విడుదల చేసిన ట్రయల్ డేటా ప్రకారం, ఈ డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్ ద్వారా డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించవచ్చు. దీనివల్ల ఇంధన ఖర్చు గణనీయంగా ఆదా అవ్వడంతో పాటు కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ల వంటి కాలుష్య కారకాల ఉద్గారాలు కూడా తగ్గుతాయి. ఒక డీపీసీపై ఏటా రూ.11.9 లక్షలు, ఎనిమిది కోచ్‌ల రైలుపై సుమారు రూ.23.9 లక్షల వరకు ఆదా అవుతుందని రైల్వే శాఖ అంచనా వేసింది.
ప్రతి డీపీసీలో 2,200 లీటర్ల సామర్థ్యంతో కూడిన ఎల్ఎన్‌జీ ట్యాంకును అమర్చారు. ఇందులో 850-900 కిలోల వరకు ఎల్ఎన్‌జీని నింపవచ్చు. ఒక్కసారి ట్యాంకును పూర్తిగా నింపితే రైలు సుమారు 1,600 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా రూ.1,542 కోట్లకు పైగా విలువైన పలు రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇందులో భాగంగా సబర్మతిలో రూ.700 కోట్లతో నిర్మించిన ఔూ+-12 లోకోమోటివ్ నిర్వహణ షెడ్‌ను ప్రారంభించి, ఒక ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌ను జెండా ఊపి పంపించారు. వీటితో పాటు అహ్మదాబాద్-పాలన్‌పూర్, అహ్మదాబాద్-సమఖియాలీ సెక్షన్లలో దేశీయ పరిజ్ఞానంతో తయారైన 'కవచ్' రైలు రక్షణ వ్యవస్థను, రెండు రైల్వే సెక్షన్లలో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను, సబర్మతి-సర్ఖేజ్ సెక్షన్ డబ్లింగ్ పనులను కూడా ప్రారంభించారు. రైలు పనితీరుకు ఎలాంటి ఆటంకం లేకుండా ఖర్చులను, కాలుష్యాన్ని తగ్గించేందుకు రైల్వే శాఖ చేస్తున్న ప్రయోగాలకు ఈ ఎల్ఎన్‌జీ రైలు నిదర్శనంగా నిలుస్తోంది.

# తమిళనాడులో ఆర్టీఐపై కీలక మార్పు

ఈ శాఖను "ఇంటెలిజెన్స్ మరియు సెక్యూరిటీ ఆర్గనైజేషన్" (గూఢచార, భద్రతా సంస్థ)గా వర్గీకరిస్తూ అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రంలో పారదర్శకత, జవాబుదారీతనంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే, తమిళనాడు ప్రభుత్వం 2026 సెప్టెంబర్ 21న మానవ వనరుల నిర్వహణ శాఖ ద్వారా +.ూ. వీం.చీశీ.57 పేరిట ఒక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 24(4) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి ఈ మినహాయింపు ఇచ్చినట్లు అందులో పేర్కొంది. ఈ సెక్షన్ ప్రకారం, రాష్ట్రాలు తమ పరిధిలోని గూఢచార, భద్రతా సంస్థలను ఆర్టీఐ చట్టం నుంచి మినహాయించే వెసులుబాటు ఉంది. ఇప్పుడు ఇదే నిబంధనను ఉపయోగించి, శాంతిభద్రతలను పర్యవేక్షించే ప్రధాన విభాగాన్ని ఈ జాబితాలో చేర్చారు. ఈ నిర్ణయం వల్ల... ఇకపై రాష్ట్రంలో జరిగే మత ఘర్షణలు, రాజకీయ ఆందోళనలు, పోలీసుల కాల్పులు, కస్టడీ మరణాలు, నిరసనలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని ఆర్టీఐ ద్వారా పొందే అవకాశం ప్రజలకు ఉండదు. శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయాన్నీ ప్రశ్నించడం లేదా సమాచారం కోరడం సాధ్యపడదు. సాధారణంగా శాంతిభద్రతల విభాగం ప్రభుత్వ పరిపాలనలో అంతర్భాగం. దానిని ఒక గూఢచార సంస్థగా వర్గీకరించి ఆర్టీఐ నుంచి మినహాయించడం అనూహ్యమైన పరిణామం. ఈ చర్యతో పౌరులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు కీలకమైన సమాచారాన్ని తెలుసుకునే హక్కును కోల్పోతారు. ఇది ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకతను దెబ్బతీస్తుందని, అధికార దుర్వినియోగానికి ఆస్కారం కల్పిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా ఈ నిర్ణయం తమిళనాడులో తీవ్ర చర్చకు దారితీసింది.

# పల్లె పండుగకు భారీ ఏర్పాట్లు

రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం వంటి కీలక పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ గ్రాంట్లు, గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సభా ప్రాంగణం, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ స్వయంగా పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
మరోవైపు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నేతలు సమాయత్తమవుతున్నారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గంలోని జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై ప్రజా సమీకరణపై చర్చించినట్లు తెలిపారు. "ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. సెప్టెంబరు 29న రామాపురం గ్రామానికి భారీగా తరలివచ్చి 'పల్లె పండుగ 3.0'ను విజయవంతం చేయాలి" అని ఆమె ప్రజలను కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సిరిసిల్ల సమస్యలపై కేటీఆర్ లేఖ

కేవలం రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలకు పరిమితం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘమైన బహిరంగ లేఖను విడుదల చేశారు.

### 8 వేల ఎకరాల భూమిపై శ్వేతపత్రం ఏది?

అసెంబ్లీలో సీఎం చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ, సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు 8 వేల ఎకరాల భూమిని దోచుకున్నారని, అందులో 2,400 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పడం నిరాధారమని కేటీఆర్ అన్నారు. 2014 నుంచి 2023 వరకు జిల్లాలో కేవలం 1,272 ఎకరాల భూ పంపిణీ జరిగిందని, అందులో సిరిసిల్ల నియోజకవర్గంలో 204 ఎకరాలు మాత్రమేనని స్పష్టం చేశారు. "ఆ 8 వేల ఎకరాల భూమి ఎక్కడుంది? స్వాధీనం చేసుకున్న 2,400 ఎకరాలు ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబర్‌లో ఉన్నాయి? ఆ వివరాలతో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. రుజువు చేయలేకపోతే సిరిసిల్ల ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### నేతన్నల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు?

బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్లతో నేతన్నలకు రూ.3,313 కోట్ల విలువైన పని కల్పించి, వారి ఆదాయాన్ని రూ.20 వేలకు పెంచామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసి, ఇతర ఆర్డర్లను దళారులకు కట్టబెట్టి నేతన్నల ఉపాధిని దెబ్బతీసిందని ఆరోపించారు. "నేతన్నల బకాయిలు రూ.60 కోట్లు ఎప్పుడు చెల్లిస్తారు? నిలిపివేసిన 10% యార్న్ సబ్సిడీ, రూ.5 లక్షల నేతన్న బీమా ఎప్పుడు పునరుద్ధరిస్తారు? తేదీలు ప్రకటించాలి" అని ప్రశ్నించారు. వీవింగ్ పార్క్, అపరెల్ పార్క్ ప్రారంభించి కార్మికులను యజమానులుగా మార్చే ప్రణాళికలను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు.

### రైతన్నకు ఇచ్చిన మాట ఏమైంది?

రైతుబంధును రూ.15 వేలకు పెంచుతామని, కౌలు రైతులకు కూడా ఇస్తామని హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. "ఎగ్గొట్టిన రైతుబంధు బకాయిలు, రూ.2 లక్షల రుణమాఫీ సంపూర్ణ అమలు, నిలిచిపోయిన రైతుబీమా పునరుద్ధరణ ఎప్పుడు చేస్తారు? స్పష్టమైన తేదీలు ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రూ.1,604 కోట్లతో చేపట్టిన మల్కపేట రిజర్వాయర్ నుంచి అప్పర్ మానేరుకు నీటిని ఎప్పుడు తరలిస్తారో చెప్పాలన్నారు.

### అభివృద్ధి, విద్య, సంక్షేమంపై ప్రశ్నల వర్షం

బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్లను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చామని, రూ.400 కోట్లతో మంజూరైన జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజీకి నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. రూ.1,564 కోట్లతో సిరిసిల్ల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.40 కోట్ల బకాయిలు విడుదల చేయాలని కోరారు.
ఆసరా పెన్షన్లను రూ.4 వేలకు ఎప్పుడు పెంచుతారని, 33 నెలలుగా మహిళలకు బాకీ ఉన్న రూ.82,500 మహాలక్ష్మి సాయం, కల్యాణలక్ష్మి తులం బంగారం హామీ ఏమైందని నిలదీశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థినులకు స్కూటీలు, ఆటో డ్రైవర్లకు రూ.12 వేల సాయం వంటి హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే హామీ, నిలిపివేసిన గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, దళితబంధు, బీసీబంధు పథకాలను ఎప్పుడు పునరుద్ధరిస్తారో చెప్పాలని కోరారు. చైతన్యానికి ప్రతీక అయిన సిరిసిల్ల గడ్డపైకి వస్తున్న ముఖ్యమంత్రి, ప్రజల పక్షాన తాము లేవనెత్తిన ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పి, తన పర్యటనకు సార్థకత చేకూర్చాలని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

# రక్షణ రంగంలో భారత్ దూకుడు

వృద్ధిని ఉదాహరణగా చూపుతూ, యుద్ధ తంత్రాలు కూడా ఇప్పుడు 5వ తరంలోకి ప్రవేశించాయని అన్నారు. "ప్రస్తుతం 5వ తరం యుద్ధాలపై చర్చ జరుగుతోంది. మారుతున్న ఈ వాతావరణంలో ప్రధానమంత్రి నాయకత్వంలో మన రక్షణ సన్నద్ధత కూడా అభివృద్ధి చెందుతోంది. స్వదేశీ క్వాంటం టెక్నాలజీని ప్రోత్సహిస్తున్నాం. కాంటాక్ట్, నాన్-కాంటాక్ట్, కైనెటిక్, నాన్-కైనెటిక్ యుద్ధాల్లో మన సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటున్నాం" అని తెలిపారు. భవిష్యత్తులో యుద్ధాలు 'మల్టీ-డొమైన్ ఎన్విరాన్‌మెంట్'లో జరుగుతాయని, పూర్తిగా టెక్నాలజీ ఆధారితంగా ఉంటాయని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. "ఆధునిక సైనికుడు కేవలం సైనికుడు మాత్రమే కాదు. వారు మల్టీ-డొమైన్‌లో పనిచేస్తారు. భవిష్యత్తులో యుద్ధ క్షేత్రం టెక్నాలజీతో నడుస్తుంది. టెక్నాలజీలో ఏ దేశం ముందుంటుందో, యుద్ధంలోనూ అదే దేశం ముందుంటుంది. మన రక్షణ వ్యూహం భవిష్యత్ సవాళ్లకు సిద్ధంగా ఉంది" అని ఆయన భరోసా ఇచ్చారు.



# డిజిటల్ పాలనకు జాతీయ పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి చెందిన రెండు కీలక ప్రభుత్వ విభాగాలకు ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారాలను సాధించిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ (ఏపీడీసీ), సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐఅపీఆర్) అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళితే, అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి చేపట్టిన డిజిటల్, సోషల్ మీడియా ప్రచారం, అవగాహన కార్యక్రమానికి గాను ఏపీడీసీకి గోల్డ్ అవార్డు దక్కింది. దేశవ్యాప్తంగా అత్యంత పరిమిత సంఖ్యలో ప్రకటించిన గోల్డ్ అవార్డులలో ఒకటి మన రాష్ట్రానికి దక్కడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. ఈ గుర్తింపు రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీ వినియోగంలో ఎంత ముందుందో చాటుతోందని అన్నారు. అదేవిధంగా, మీడియా అక్రిడిటేషన్, మేనేజ్‌మెంట్ సిస్టమ్ కోసం సమాచార, పౌర సంబంధాల శాఖకు సిల్వర్ అవార్డు లభించింది. దేశవ్యాప్తంగా ఇచ్చిన 30 సిల్వర్ అవార్డుల్లో ఏపీకి ఒకటి దక్కడం హర్షణీయమని చంద్రబాబు తెలిపారు. సాంకేతిక ఆధారిత పాలన, డిజిటల్ ఆవిష్కరణలలో ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న పురోగతికి ఈ జాతీయ స్థాయి గుర్తింపు ఒక నిదర్శనమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ విజయం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ గర్వకారణమని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులను ప్రోత్సహించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా అందించడంలో టెక్నాలజీ పాత్రను ఆయన ఈ సందర్భంగా మరోసారి నొక్కి చెప్పారు.

# కూటమిలో సమన్వయమే

## స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం: పల్లా శ్రీనివాసరావు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు ఎప్పుడు ప్రకటించినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమన్వయ కమిటీలను మరింత చురుగ్గా మార్చాలని సూచించారు. స్థానిక సమస్యలు, ప్రజావసరాలపై పూర్తి అవగాహన ఉండి, ప్రజల్లో ఆదరణ కలిగిన అత్యంత అనుకూలమైన అభ్యర్థులను గుర్తించడంపై దృష్టి సారించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. క్షేత్రస్థాయిలోని రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, అందుకు అనుగుణంగా కార్యాచరణలో మార్పులు చేసుకోవాలని నేతలకు సూచించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం, కార్యకర్తల మధ్య నిరంతర సమాచార మార్పిడి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతను చాటాలని, సమష్టి కృషితో ఘన విజయం సాధించాలని పల్లా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఎం.ఏ. షరీఫ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, మూడు పార్టీల ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి బ్యాంకులు బంద్..

(మొదటి పేజీ తరువాయి)

(బుధవారం) వరకు ఈ సమ్మె జరగనుంది. దీంతో బ్యాంకు బ్రాంచులలో అందించే పలు కీలక సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. సమ్మెకు కారణాలు ఇవే.. వారానికి ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలన్నది బ్యాంకు యూనియన్ల ప్రధాన డిమాండ్‌గా ఉంది. దీంతో పాటు పెన్షన్ ప్రయోజనాల్లో మార్పులు, ఇతర సర్వీస్ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఈ డిమాండ్ల సాధన కోసమే సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ప్రధానంగా పాల్గొంటున్నందున వాటిపైనే ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ప్రైవేట్ రంగ బ్యాంకులపై ఈ ప్రభావం తక్కువగా ఉండే అవకాశం ఉంది. నిలిచిపోయే సేవలు ఇవి.. ఈ మూడు రోజుల సమ్మె వల్ల బ్యాంకు బ్రాంచులకు వెళ్లి చేసుకోవాల్సిన పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. ముఖ్యంగా కింది సేవలు నిలిచిపోవచ్చు: బ్రాంచులలో నగదు డిపాజిట్లు, విత్‌డ్రాలు. పాస్‌బుక్ అప్‌డేట్, ప్రింటింగ్. చెక్ క్లియరింగ్, ఇతర చెక్ సంబంధిత లావాదేవీలలో జాప్యం. కొత్త డిమాండ్ డ్రాఫ్టుల (డీడీ) జారీ. కేవైసీ, అకౌంట్ వివరాల మార్పులు వంటి పనులు. లోన్ దరఖాస్తులు, డాక్యుమెంటేషన్, వెరిఫికేషన్ ప్రక్రియలు. బ్యాంక్ లాకర్ సేవలు. కొనసాగనున్న సేవలు బ్రాంచులలో ప్రత్యక్ష సేవలు నిలిచిపోయినా, డిజిటల్ సేవలు యథావిధిగా కొనసాగుతాయని యూనియన్లు తెలిపాయి. యూపీఐ చెల్లింపులు, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా ఖాతాదారులు తమ లావాదేవీలను యథావిధిగా జరుపుకోవచ్చు. ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. అయితే, కొన్ని ప్రాంతాల్లో ఏటీఎంలలో నగదు లభ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంది. నగదు డిపాజిట్ మెషీన్లు కూడా పనిచేస్తాయి. ఆదివారం పనిచేస్తున్న బ్యాంకులు సమ్మె కారణంగా ప్రజలకు కలిగే ఇబ్బందులను తగ్గించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక అసాధారణ నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ అనుమతితో నేడు (ఆదివారం) కూడా ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను పనిచేయాలని ఆదేశించింది. దీంతో ఖాతాదారులు తమ అత్యవసర బ్యాంకు పనులను ఆదివారమే పూర్తి చేసుకోవచ్చు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు బ్రాంచులు మూసి ఉండనున్నందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# విజయవాడలో సచివాలయ

## ఉద్యోగుల ఆందోళనతో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

వేలాదిగా తరలివచ్చిన ఉద్యోగులను పోలీసులు అడ్డుకోవడంతో ధర్నా చౌక్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలపై ప్రభుత్వం స్పందిస్తూ, ఉద్యోగుల సంక్షేమానికి



కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చింది. ఆదివారం ఉదయం, రాష్ట్ర నలుమూలల నుంచి సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో విజయవాడలోని గాంధీ నగర్ ధర్నా చౌక్‌కు చేరుకున్నారు. ఏడేళ్లుగా సచివాలయ సిబ్బందిగా పనిచేస్తున్నా, ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు, సౌకర్యాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ధర్నా చౌక్‌కు చేరుకోకముందే పోలీసులు వారిని ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, నిరసనకారులకు మధ్య తోపులాట జరిగింది. పోలీసుల వలయాన్ని ఛేదించుకుని పలువురు ఉద్యోగులు ధర్నా చౌక్‌కు చేరుకోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ప్రభుత్వ వైఖరికి, పోలీసుల చర్యలకు వ్యతిరేకంగా ఉద్యోగులు నినాదాలు చేశారు.

### ఉద్యోగుల ఆందోళనపై మంత్రి స్పందన

సచివాలయ ఉద్యోగుల ఆందోళనపై మంత్రి డీఎస్‌బీవీ స్వామి స్పందించారు. ఉద్యోగుల సంక్షేమం విషయంలో సంకీర్ణ ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు. సిబ్బంది రెగ్యులరైజేషన్, వారికి కల్పించాల్సిన సౌకర్యాల విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గతంలో జరగాల్సిన రెగ్యులరైజేషన్‌ను ప్రస్తుత ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. త్వరలో కొత్త పీఆర్సీ కమిషన్ వేయబోతున్నామని తీపి కబురు చెప్పారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. వారి డిమాండ్ మేరకు నోషనల్ ఇంక్రిమెంట్ల దస్త్రం ఆర్థిక శాఖ పరిశీలనకు పంపామని వెల్లడించారు. అయితే, కొందరు వ్యక్తులు రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. ఆందోళన ముసుగులో సంఘ విద్రోహ శక్తులు చొరబడి హింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన లిఖితపూర్వక హామీ లభించేంత వరకు తమ ఆందోళన కొనసాగుతుందని ఉద్యోగ సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వ హామీలు, ఉద్యోగుల డిమాండ్ల నేపథ్యంలో ఈ వ్యవహారంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది.

# నేడు కర్నూలు నగరపాలక సంస్థలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం

- కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కర్నూలు నగరపాలక సంస్థకు చెందిన అన్ని విభాగాల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పరిశుభ్రత తదితర సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు రాలేని పౌరులు 7422992299 నంబర్‌కు కాల్ చేయడం లేదా వాట్సాప్ సందేశం ద్వారా తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని కమిషనర్ సూచించారు.

# నేడు జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక .

- ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యం.
- జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు ఈ నెల 28వ తేదీ సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్, మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వినతులను పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు.

ప్రజలు తమ సమస్యలను ఎవవనశీయిఎ.ఖజూ.న్రశీజ.అఅ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని, అర్జీల పరిష్కార స్థితిని టోల్‌ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయిలో సమస్యలను పరిష్కరించుకోవాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయి ్రా+=ాలో సమర్పించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించాలని ఆదేశించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి తరానికి ఆదర్శం

-సాదుల పవన్ కుమార్

నంగునూరు, సెప్టెంబర్ 27 నంగునూర్ మండల కేంద్రంలో పద్మశాలి సమాజం



ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నాయకులు, పద్మశాలి సమాజ ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని దేశ సేవ చేసిన ఆయన.. అనంతరం తెలంగాణ ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రామలింగం, సాదుల చంద్రశేఖర్, దాసరి రవి, కారపురి శ్రీనివాస్, బింగి రవీందర్, బొజ్జ మహేష్, ఆనందాస్ విష్ణుమూర్తి, దాసరి మల్లేశం, కారంపూరి రామచంద్రం, ఆరగొండ శశి, పోతన వినోద్, దికొండ భాను, దాసరి వినయ్, దాసరి శేఖర్, వేముల ప్రశాంత్, గాజర్ల సిద్దు, దాసరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం

బనగానపల్లె , సెప్టెంబర్ 27, పల్లెవెలుగు మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి



అమ్మవారి దేవస్థానానికి తిరుపతి పట్టణానికి చెందిన సిబ్బాల మురళి, ఆయన సతీమణి శ్రీలక్ష్మి , వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 25,116/- రూ" చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు ఆదివారం అందచేశారు.

# పాణ్యంలో సెప్టెంబర్ 30న జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలు..



పాణ్యం సెప్టెంబర్ 27 పల్లె వెలుగు : నంద్యాల జిల్లా స్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు సెప్టెంబర్ 30న పాణ్యంలో నిర్వహించనున్నట్లు నంద్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ ఆదేశాల మేరకు 52వ రాష్ట్ర, జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో భాగంగా 28వ అంతర్ జిల్లాల పోటీలకు ఈ ఎంపికలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పాణ్యం మండలంలోని విజయానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సెప్టెంబర్ 30న బుధవారం ఉదయం 10 గంటలకు ఎంపిక పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. అక్టోబర్ 16 నుంచి 18 వరకు మార్కాపురంలో జరగనున్న అంతర్ జిల్లాల పోటీల్లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్లను ఈ ఎంపికల ద్వారా ఎంపిక చేయనున్నారు. బాలురు 75 కిలోలలోపు, బాలికలు 65 కిలోలలోపు బరువు కలిగి ఉండాలి. బాలురు, బాలికలకు 20 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉండాలి. బాలురు 04-11-2006న లేదా ఆ తర్వాత, బాలికలు 29-11-2006న లేదా ఆ తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులు గ్రామపంచాయతీ లేదా మున్సిపాలిటీ జారీ చేసిన జనన ధ్రువీకరణ పత్రం, 10వ తరగతి మార్కుల మెమో జిరాక్స్, ఒరిజినల్ ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన 14 మంది బాలురు, 14 మంది బాలికలను నంద్యాల జిల్లా కబడ్డీ జట్లకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు 52వ జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్ల తరఫున పాల్గొంటారని పేర్కొన్నారు. బాలుర జాతీయ పోటీలు పాట్నా (బీహార్), బాలికల పోటీలు ఫరీద్‌కోట్ (పంజాబ్)లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అర్హులైన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు చింతల మోహన్‌రావు యాదవ్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి శివలింగయ్య యాదవ్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ వసుంధర దేవి, కార్యవర్గ సభ్యులు రామేశ్వరరెడ్డి, రమణ కోరారు. మరిన్ని వివరాలకు 9441243601 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# విశ్వనగర్ చామకాలువ పై బ్రిడ్జి నిర్మాణ మరియు శ్రీరామ థియేటర్ నుండి విశ్వనగర్ వరకు సిమెంటు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. 4 కోట్ల రూపాయలతో విశ్వనగర్ చామకాలువ పై బ్రిడ్జి నిర్మాణ మరియు శ్రీరామ థియేటర్ పక్కన నుండి విశ్వనగర్ వరకు నూతనంగా నిర్మించతలపెట్టిన సిమెంటు రోడ్డు పనులకు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శంకుస్థాపన చేశారు.

ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు . శ్రీరామ థియేటర్ పక్కన నుండి విశ్వనగర్ వరకు ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నూతన సిమెంటు రోడ్డుతో పాటు చామకాలువపై బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ వంతెన మరియు రోడ్డు నిర్మాణం పూర్తయితే విశ్వనగర్ పరిసర ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరుతుంది, ప్రయాణ కష్టాలు శాశ్వతంగా తీరిపోతాయని అన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిర్ణీత గడువులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమానికి 17వ వార్డు (విశ్వనగర్) తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఎం. రామ మద్దయ్య , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, జిల్లెల్ల శ్రీరాములు, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, కళ్యాణ్ , చలం బాబు, శివ శంకర్ యాదవ్ , తిమ్మయ్య , జెపి , వడ్డె జనార్ధన్ , మంజుల సుబ్బరాయుడు , మిద్దె ఉసేని , గొలుసు నాగేశ్వరరావు, కండే శ్యాంసుందర్ లాల్, రామలింగారెడ్డి, రాము మరియు మున్సిపల్ కమిషనర్ శేషన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల అక్రమ అరెస్టులు ఆపాలి.

-ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి. -ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు.



ఆదోని (పల్లె వెలుగు): తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోలీసుల అనుమతితో ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తున్న సచివాలయ ఉద్యోగులను ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని, అలాగే గుంటూరులో సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకుడిని సస్పెండ్ చేయడాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు.

ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. ఉద్యోగులు తమ హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే, గత రెండు మూడు రోజులుగా ప్రభుత్వం పోలీసుల ద్వారా తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తోందని ఆరోపించారు. సచివాలయ ఉద్యోగులు సోషల్ మీడియా ద్వారా ఉద్యమానికి పిలుపునిచ్చారనే కారణంతో గుంటూరులో ఓ ఉద్యోగ సంఘం నాయకుడిని కమిషనర్ సస్పెండ్ చేసినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని తెలిపారు.

ప్రభుత్వం నిర్బంధాలను ఎంతగా ప్రయోగిస్తే, అంతే వేగంగా ప్రజా ఉద్యమాలు పుట్టుకొస్తాయని శ్రీనివాసులు అన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరిన వారిపై ఎక్కడికక్కడ నిర్బంధాలు విధించడం రాష్ట్రంలో ఇటీవల పెరిగిపోయిందని విమర్శించారు.

విద్యార్థులు ఆందోళనలు నిర్వహించిన సందర్భాల్లో విద్యార్థినుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులను అరెస్టు చేయడం, కాకినాడలో నిరుద్యోగులు ఉద్యమించిన సమయంలో నిరుద్యోగులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై కేసులు నమోదు చేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు.

నారా లోకేష్, చంద్రబాబు నాయుడు పర్యటించే ప్రాంతాల్లో ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించే వారిని అరెస్టులు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని శ్రీనివాసులు ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే నిర్బంధాలను నిలిపివేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన సచివాలయ ఉద్యోగులను బేషరతుగా విడుదల చేయాలని, ఉద్యోగ సంఘం నాయకుడిపై విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ చర్యలను వెంటనే నిలిపివేయకపోతే ప్రజల్లో మరింత వ్యతిరేకత వ్యక్తమవుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా స్పందించే పరిస్థితి వస్తుందని శ్రీనివాసులు హెచ్చరించారు.

# జిల్లాలో ఘనంగా ప్రారంభమైన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు.



- పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని కల్పించడం, పరిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత.
- పర్యాటక ప్రాంతాల విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేయాలి : జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్.
- పర్యాటక దినోత్సవం సందర్భంగా అందరి ఆకర్షించిన సాంస్కృతిక కార్యక్రమాలు.

**● పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు. ● పర్యాటక రంగ అభివృద్ధికి మరిన్ని చర్యలు, యాగంటి, అహోబిలంలో రోప్‌వే ప్రాజెక్టులకు ప్రతిపాదనలు : జిల్లా పర్యాటకశాఖ అధికారి సునీల్ కన్నా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



పర్యాటకం అంటే కేవలం ఒక ప్రాంతాన్ని సందర్శించడం మాత్రమే కాదని, ఆయా పర్యాటక ప్రాంతాల చరిత్ర, విశిష్టత, ప్రాధాన్యత, మతపరమైన నేపథ్యాన్ని తెలుసుకోవడం కూడా పర్యాటకంలో భాగమని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాలు నందు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభమైన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి సునీల్ కన్నా, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి శివారెడ్డి తో కలిసి వేడుకలు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్ ప్రారంభించారు.

జాయింట్ కలెక్టర్ ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు విద్యార్థులకు, పర్యాటకులకు శుభాకాంక్షలు తెలుపుతూ.

జిల్లాలోని శ్రీశైలం, మహానంది, యాగంటి తదితర ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల విశిష్టతను విద్యార్థులు సోషల్ మీడియా ద్వారా, తమ స్నేహితులు, కుటుంబ సభ్యులకు తెలియజేస్తూ విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. మన ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాల గురించి మరింత మందికి తెలిసేలా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. పర్యాటకుల సంఖ్య పెరగడం వల్ల జిల్లాలో ఆర్థిక అభివృద్ధి తో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు.

పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని కల్పించడం, పరిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు మంచి ఆతిథ్యం అందిస్తూ, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్, లఘుచిత్రాల తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను అభినందించి విజేతలకు జాయింట్ కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఇటువంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు పర్యాటక ప్రాంతాల చరిత్ర, సంస్కృతి, విశిష్టతపై కొత్త విషయాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని పేర్కొంటూ వారిని అభినందించారు.

జిల్లా పర్యాటక శాఖ అధికారి. మాట్లాడుతూ కర్నూలు జిల్లా విభజన అనంతరం ఏర్పడిన నంద్యాల జిల్లా ఆధ్యాత్మిక, పర్యావరణ, చారిత్రకశీగా పర్యాటకానికి అనుకూలమైన అనేక ప్రాంతాలను కలిగి ఉందని అధికారులు తెలిపారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధికి సంబంధించి మొత్తం 28 ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గుహలు సుమారు 2.49 కిలోమీటర్ల మేర విస్తరించి, దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన సహజ గుహలుగా నిలిచాయన్నారు. జిల్లాకు ఇవి ప్రత్యేక పర్యాటక ఆకర్షణగా ఉన్నాయని అన్నారు.

బేతంచెర్ల మండలంలో ఉన్న బిల్లసర్గం గుహలు చారిత్రక, సహజ ప్రాధాన్యత కలిగిన పర్యాటక ప్రాంతం, ప్యాపిలి మండల పరిధిలో ఉన్న ఈ సహజసిద్ధమైన గుహలు పర్యాటకులను ఆకర్షించే ప్రాంతాల్లో ఒకటిగా ఉన్నాయని అధికారులు తెలిపారు. జిల్లాలోని శ్రీశైలం, యాగంటి, మహానంది, అహోబిలం వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలు రాష్ట్రంలోని పర్యాటక రంగంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. శ్రీశైలం ప్రముఖ శైవ క్షేత్రంగా, యాగంటి ఉమామహేశ్వర స్వామి వారి క్షేత్రంగా, మహానంది పంచనంది క్షేత్రాలలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా, అహోబిలం నవనరసింహ క్షేత్రంగా ప్రసిద్ధి చెందాయన్నారు. అహోబిలం ప్రాంతం సాహస పర్యాటకానికి కూడా అనుకూలంగా ఉందని తెలిపారు. యాగంటి, అహోబిలంలో రోప్‌వే ప్రాజెక్టులకు ప్రతిపాదనలు శ్రీశైలంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న రోప్‌వే సౌకర్యంతో పాటు జిల్లాలోని ఇతర ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో కూడా పర్యాటక మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. యాగంటి, అహోబిలం క్షేత్రాల్లో నూతన రోప్‌వే ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరంపర్యాటకం అంటే కేవలం ప్రదేశాలను సందర్శించడం మాత్రమే కాదని, ఆయా ప్రాంతాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి విశిష్టతలను తెలుసుకోవడం ద్వారా కొత్త అనుభూతులను పొందడం కూడా పర్యాటకంలో భాగమని అన్నారు. నంద్యాల జిల్లాలోని విద్యార్థులు, యువత, ప్రజలు జిల్లాలోని కనీసం ఒక పర్యాటక ప్రాంతాన్ని సందర్శించి, వాటి విశిష్టతను ఇతరులకు తెలియజేస్తూ జిల్లా పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. పర్యాటకుల రాక పెరగడం ద్వారా స్థానికంగా ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరగడంతో పాటు జిల్లా ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతను పాటిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పర్యాటక శాఖ అధికారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రబీ సీజన్ కు విత్తనాలు ఉచితంగా ఇవ్వాలి - ఏపీ రైతు సంఘం డిమాండ్



బేతంచెర్ల, పల్లె వెలుగు సెప్టెంబర్ 27 : రబీ సీజన్ కు విత్తనాలను రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందించాలని ఏపీ రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం రైతు సంఘం నాయకులు రైతులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు, మండల కార్యదర్శి పి. రామ్మోహన్ లు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ లో సరైన వర్షాలు కురవక వేసిన పంటలన్నీ ఎండిపోయాయని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన పంటలన్నీ ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వ సహకారం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో గత వారం నాలుగు రోజుల పాటు కురిసిన వర్షాల వల్ల ఆరుతడి పంటలు సాగు చేసుకోవడానికి మంచి అదును ఏర్పడిందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే రైతాంగానికి అవసరమైన ఆరుతడి పంటల విత్తనాలైన శనగ, మినుములు, మొక్కజొన్న, జొన్న, పెసలు, ఉలవలు తదితర విత్తనాలను ఉచితంగా రైతు సేవా కేంద్రాల ద్వారా సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మధుసూదన్, అనిల్, ఎల్ల కేశవులు, రాంబాబు, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపిన వీఆర్ఏలు

బనగానపల్లె, సెప్టెంబర్ 27, పల్లెవెలుగు 11వ రోజుల నుండి వీఆర్ఏల నిరసన



తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఒంటికాలిపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు ఆదివారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు 11వ రోజు వీఆర్ఏలు ఒంటి కాలిపై నిలబడి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. వీఆర్ఏల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సహాయ నిరాకరణ ఉద్యమం 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా లివీఆర్ఏలు ఒంటికాలిపై నిలబడి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ తరహాలో వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని, మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో అర్హులైన వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. 11 రోజులుగా నిరసన కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో, తమ సమస్యలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకు ఒంటికాలిపై నిలబడి నిరసన చేపట్టామని వీఆర్ఏలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు గౌస్ పీర, ఉపాధ్యక్షులు తలారి బాలుడు, తలారి సుబ్రహ్మణ్యం, కె. హరిబాబు, తలారి ప్రసాద్, తలారి శ్రీనివాసులు , వీఆర్ఏలు పాల్గొన్నారు

## కూతుర్లు అంటే మా ఇంటి మహాలక్ష్మి లు

**ఘనంగాజాతీయకూతుర్లదినోత్సవ వేడుకలు(శుభాకాంక్షలు)**



దొర్నిపాడు సెప్టెంబర్ 27 పలివెలుగు న్యూస్ ఆడపిల్లలుఅంటేఆదిపరాశక్తులతో సమానంగా మా ఇంటి మహాలక్ష్మి లుఅని మన పూర్వీకులు ,మన పెద్దలు కూడా కంటే కూతుర్నే కనాలి, వింటే మహా భారతమే వినాలి, తింటే గారెలే తినాలి అన్నారు ఆడపిల్లలను కన్నతల్లిదండ్రులు పాదం





శీను యశోద ,ఎర్రం నర్సిరెడ్డి,సుజాతఅమడాలరాంప్రసాద్ ,సాలమ్మ దంపతులు జాతీయ కూతుర్ల దినోత్సవ వేడుకలను కూతుర్ల చేత కేక్ కట్ చేసిఘనంగాకూతుర్లదినోత్సవాన్నిజరుపుకొనికూతుర్లను కన్నప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా ఆడపిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూకూతుర్లు , తల్లి తండ్రులమధ్యప్రేమఅనురాగలకుగుర్తుగాసెప్టెంబర్ 27 జాతీయ కూతుర్లదినోత్సవంజరుపుకుంటున్నామన్నారు, ప్రధాని నరేంద్ర మోడీ భేటీ బచావ్ భేటీ పడవో అని ఆడపిల్ల ల ఆవశ్యకతను దేశ ప్రజలకు చాటి చెప్పారు అన్నారు, ఎర్రం నర్సిరెడ్డి మాట్లాడుతూ మా కూతుర్లు ఇంద్ర ప్రభ,నాగచంద్రిక పవిత్ర లు ఎంబిబిఎస్, సివిల్స్,ఎన్ఐటి గోపాల్ లో ఉన్నత విద్యలు చదువుతున్నారు అన్నారు, పాదం శీను మాట్లాడుతూమా కూతుర్లు సుమిత్ర, సుజాత సుస్మితలు, డెంటల్, బిటెక్ అగ్రికల్చర్ బీఎస్సీ చదువులు చదివారన్నారు, రాంప్రసాద్ మాట్లాడుతూ వర్షిత రుక్మిణి లుచిన్నవారు కావడంతో ఐదుఏడుతరగతులుచదువుతున్నారుఅన్నారు,కూతుర్లనుమాకుదేవుడుఇచ్చినగొప్పవరంలాంటిబహుమతిఅన్నారు కూతుర్లు కన్న ప్రతి ఒక్కరికి ఇవే మా శుభాకాంక్షలు అని తెలిపారు

## ఆర్ఎస్ గాజులపల్లె రైల్వే గేట్ తాత్కాలికంగా మూసివేత

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో ఎల్ సి - 192 రైల్వే గేటు 4 రోజుల పాటు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. రైల్వే డబ్లింగ్ పనులలో భాగంగా మహానంది- బోయలకుంట్ల మెట్టలో వాహనాల రాకపోకలను ఆదివారం నుంచి 30వ తేదీ సాయంత్రం 6 వరకు తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నామన్నారు. ప్రజలు, వాహనదారులు ఈ విషయాన్ని గమనించి ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని సూచించారు.





# మెగా యూత్ ఫోర్స్ కో కన్వీనర్ గా ప్రసాద్

బనగానపల్లె, సెప్టెంబర్ 27, పల్లెవెలుగు మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం "మెగా యూత్ ఫోర్స్లి బనగానపల్లె నియోజకవర్గ కో కన్వీనర్ గా బనగానపల్లెకు చెందిన రాజపోగుల ప్రసాద్ ను ఎన్నుకున్నారు. మెగా యూత్ ఫోర్స్ వ్యవస్థాపకురాలు కొనిదెల సుస్మిత ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రసాద్ మాట్లాడుతూ మెగా యూత్ ఫోర్స్ కో కన్వీనర్ అవకాశం కల్పించిన మెగాస్టార్ చిరంజీవికి సుస్మితకు కృతజ్ఞతలు తెలిపారు.సామాజిక సేవలను విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# సిపిఐ మండల మాజీ కార్యదర్శి ఎర్రబాషా మృతి

## -నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి

బనగానపల్లె, సెప్టెంబర్ 27, పల్లెవెలుగు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బనగానపల్లె మండల మాజీ కార్యదర్శి ఎర్రబాషా గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం ఎర్ర భాష



మృతి చెందిన విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు,సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఎర్రబాషా భౌతికకాయానికి సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సుంకయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు సంజీవులు, సిపిఐ మండల కార్యదర్శి శివయ్య, ఎంఆర్పీఎస్ నాయకులు పెద్ద మునయ్య,చేతి వృత్తి దారుల సంఘం నాయకులు శివ నాగయ్య, వెంకటసుబ్బయ్య, కొత్తూరు నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రంగనాయుడు మాట్లాడుతూ ఎర్రబాషా సిపిఐలో సుదీర్ఘకాలం పనిచేస్తూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ఎర్ర భాష మృతి వామపక్ష ఉద్యమానికి, సిపిఐ పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఎర్రబాషా ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

# టిప్పర్ కింద పడి బాలుడు మృతి

బనగానపల్లె, సెప్టెంబర్ 27, పల్లెవెలుగు పట్టణంలోని గుత్తి రోడ్డు లోని రాజు నగర్



సమీపంలో టిప్పర్ కిందపడి బండి కార్తీక్ రెడ్డి(7) మృతి చెందినట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు ఆదివారం మండలంలోని యాగంటి పల్లె గ్రామానికి చెందిన బండి శివారెడ్డి, మనుమడు కార్తీక్ రెడ్డి ని మోటర్ సైకిల్ పై తోలుకొని బనగానపల్లెకు వచ్చారు. తిరిగి యాగంటి పల్లెకు వెళ్తుండగా రాజు నగర్ సమీపంలో మోటార్ సైకిల్ నిలిపి మాట్లాడుతుండగా టిప్పరు రివర్స్ లో వచ్చి మోటార్ సైకిల్ ను తగలడంతో బాలుడు టిప్పర్ టైర్ల కింద పడి మృతి చెందినట్లు సిఐ తెలిపారు .యాగంటి పల్లె గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వర రెడ్డి, సరస్వతి ల కుమారుడు బండి కార్తీక్ రెడ్డి టిప్పర్ కింద పడి బాలుడి మృతి చెందారు. బండి శివారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# భగత్ సింగ్ జీవిత చరిత్ర తో అక్షర నివాళి



నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 27 . (పల్లె వెలుగు ):నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ సెప్టెంబర్ 28 న స్వాతంత్ర సమర యోధులు భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని ఏ4 డ్రాయింగ్ చార్టు మీద ఎటువంటి గీతలు లేకుండా మైక్రో పెన్ను తో భగత్ సింగ్ జీవిత చరిత్రను తెలుగు అక్షరాలతో వ్రాస్తూ ఆ మహా వీరునికి చిత్ర నివాళి అర్పించానని తెలిపారు. ఈ చిత్రం వేయడానికి 2 గంటల సమయం పట్టిందన్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ఈ చిత్రంలో భగత్ సింగ్ బాల్యం నుండి మరణం వరకు ఆయన జీవితంలో




ముఖ్యమైన అంశాలు ఈ చిత్రంలో వ్రాసాను. భగత్ సింగ్ నాన్న కిషన్ సింగ్ మరియు చిన్నాన్న అజిత్ సింగ్ ఇద్దరు స్వాతంత్ర సమర యోధులే. అందుకే భగత్ సింగ్ కి చిన్ననాటి నుంచి దేశ భక్తి ఎక్కువ.భరతమాత ముద్దు బిడ్డ. విప్లవ వీరుడు.23 సవంత్సరాలకే దేశం కోసం ఉరి కొయ్య ను ముద్దాడి ప్రాణాలు అర్పించిన మహా వీరుడు.ప్రతి ఒక్కరు ఆ మహా నీయుని చరిత్ర తెలుసు కోవాలి. ముఖ్యంగా యువత కు స్ఫూర్తి భగత్ సింగ్.గతం లో ఎన్నో సార్లు ఆ మహా వీరుని చిత్రాలు వేసాను. ఈసారి ఈ విధంగా వేసాను.ఆ అమర వీరునికి జోహార్లు..

# బ్లడ్ క్యాన్సర్ కు గురైన డిగ్రీ విద్యార్థి

## దాతల సహాయం కోసం ఎదురుచూపులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 27: ఉన్నత చదువులు చదివి జీవితంలో ఏదో సాధించాలన్న తపనతో ఉన్న ఓ డిగ్రీ విద్యార్థి ఊహించని విధంగా బ్లడ్ క్యాన్సర్ వ్యాధికి గురై ఆస్పత్రి పాలయ్యాడు. ప్రస్తుతం చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ పేద విద్యార్థి కుటుంబం దాతల సహాయం కోసం అర్థిస్తూ ఉంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న చిన్నదేవులాపురం గ్రామానికి చెందిన అడ్డాకుల రామయ్య అనే నిరుపేద వ్యవసాయ కూలీకి ముగ్గురు కొడుకులు కాగా కార్తీక్ (18) రెండవ సంతానం. 2024బి26 సంవత్సరంలో బండి ఆత్మకూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్లో బీకాం విద్యను అభ్యసించాడు. అప్పటికే అనారోగ్యంతో ఉన్న కార్తీక్ కు తాను బ్లడ్ క్యాన్సర్ కు గురి అవుతున్నానన్న విషయం గుర్తించలేకపోయాడు. కొడుకు అనారోగ్య పరిస్థితిని చూసి తండ్రి రామయ్య నంద్యాల కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స చేయిస్తూ వచ్చాడు. రక్త కణాలు తక్కువగా ఉన్నాయని గతంలో రెండు సార్లు కార్తీకు రక్తం ఎక్కించారు. ఇలాంటి పరిస్థితులలోని నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం విద్యను అభ్యసించేందుకు కాలేజీలో చేరాడు. అయినప్పటికీ అనారోగ్య పరిస్థితులు కార్తీక్ ను వెంటాడుతూనే ఉన్నాయి. వారం రోజుల క్రితం మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో కార్తీక్ ను చికిత్స నిమిత్తమై తీసుకొని వెళ్లారు. అక్కడి వైద్యులు కార్తీకుని పరిశీలించిన అనంతరం, బ్లడ్ క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లుగా ఉన్నాయి, మీరు వెంటనే చెన్నై కి వెళ్ళమని వైద్యులు సలహా ఇచ్చారు. అక్కడ వెళ్లిన తర్వాత కార్తీక్ కు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం బ్లడ్ క్యాన్సర్ కు గురైనట్టుగా నిర్ధారించారు. ప్రస్తుతం నాలుగు రోజుల నుండి చెన్నై ఆసుపత్రిలో కార్తీక్ చికిత్స పొందుతున్నాడు. ఆయుష్మాన్ భవ ద్వారా కార్తీక్ కు అక్కడి వైద్యులు చికిత్స నిర్వహిస్తున్నారు. రెక్కడితే గాని డొక్కనిండని పరిస్థితులలో కార్తీక్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ ఉంది. కొడుకు పరిస్థితి చూసి తండ్రి రామయ్య బోరున విలపిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాతల సహాయం కోసం ఆ కుటుంబం ఎదురుచూస్తూ ఉంది. పై ఫోటోలో ఉన్న నంబర్ కు దాతలు సహాయం చేయాలని ఆ కుటుంబం దీనంగా అర్థిస్తూ ఉంది.

### ఫైట్ ఫర్ కార్తీక్

చెన్నై ఆస్పత్రిలో బ్లడ్ క్యాన్సర్ వ్యాధికి గురై చికిత్స పొందుతున్న కార్తీక్ కుటుంబాన్ని ఆదుకునేందుకు లిఫైట్ ఫర్ కార్తీక్లిఅనే నినాదాన్ని ముందుకు తెస్తున్నారు. బండి ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామర్స్ లెక్చరర్ గా పనిచేస్తున్న ప్రసాద్ కార్తీక్ ఆరోగ్య పరిస్థితులపై స్పందించారు. కార్తీక్ తమ కళాశాల నుండి వెళ్లిపోయి ఇతర కళాశాలలో డిగ్రీ చదువుతున్నప్పటికీ కార్తీక్ పరిస్థితులపై లెక్చరర్ ప్రసాద్ మానవత్వాన్ని చూపుతున్నారు. కార్తీక్ కళాశాలలో చదువుతున్న సమయంలో చురుకైన విద్యార్థి అని, కార్తీక్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేందుకు తమ వంతు మానవ ప్రయత్నం చేస్తున్నామని లెక్చరర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ విషయంపై కార్తీక్ తో పాటు చదివిన తోటి విద్యార్థులను సమైక్యపరిచి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసే ప్రయత్నాలు చేస్తున్నారు. కార్తీక్ ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని చాటి ఓ నిండు ప్రాణాన్ని కాపాడేందుకు తమ వంతు చేయూతనందించాలని లెక్చరర్ ప్రసాద్ విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.

# నంద్యాలలో ఘనంగా టిడ్కో గృహ ప్రవేశ మహోత్సవం.

- 560 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ.
- డిసెంబర్ 2026 నాటికి మిగిలిన ఇళ్లన్నీ పూర్తి చేసి అందజేస్తాం.
- మినీ టౌన్షిప్ తరహాలో గేటెడ్ కమ్యూనిటీ వసతులు.







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నంద్యాల పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఎ.పి.టిడ్కో – పి.యం.ఎ.వై (అర్బన్) ఎన్.టి.ఆర్ నగర్ గృహ ప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. నంద్యాల పట్టణంలోని ఎస్.ఆర్.బి.సి కాలనీ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో 560 మంది లబ్ధిదారులకు నూతన గృహాల తాళాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, ఇంచార్జి కలెక్టర్ సూరజ్ ధనంజయ్ గనోర్ అందజేశారు. సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సొంత ఇల్లు లేని పేద కుటుంబం ఉండకూడదన్నదే ప్రభుత్వ ముఖ్య సంకల్పమని తెలిపారు . అర్హత కలిగిన ప్రతి నిరుపేదకూ పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని కాపాడతామని తెలిపారు. కుల, మత, రాజకీయ వర్గాలకు అతీతంగా, పూర్తి నిష్పక్షపాతంగా సచివాలయాల ద్వారా సర్వే నిర్వహించి, సోషల్ ఆడిట్ పూర్తి చేసి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా నిరుపేదలపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా ఉండాలని, రూ.6.55 లక్షల విలువైన 300 చదరపు అడుగుల ఇంటిని కేవలం రూపాయికే (రూ.1/-) అందిస్తున్నామని చెప్పారు. అలాగే 365, 430 చదరపు అడుగుల ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులు చెల్లించాల్సిన ముందస్తు వాటా మొత్తంలో 50 శాతం రాయితీ కల్పించి పేదలకు అండగా నిలిచామన్నారు. లబ్ధిదారులకు ఉచితంగా స్థలాన్ని ఇవ్వడమే కాకుండా, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కూడా ప్రభుత్వమే భరిస్తూ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తున్నామని తెలిపారు. వివిధ కారణాల వల్ల గతంలో ఇళ్లు రాని లబ్ధిదారులకు వారు చెల్లించిన వాటా సొమ్మును నేరుగా వారి ఖాతాల్లోకే రీఫండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ రోజు ఎస్.ఆర్.బి.సి లేఅవుట్లో 560 మంది లబ్ధిదారులకు స్వయంగా ఇళ్ల తాళాలు అందజేశామని, మిగిలిన ఇళ్ల నిర్మాణాలను సైతం యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి డిసెంబర్ 2026 నాటికి లబ్ధిదారులందరికీ అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ గృహ సముదాయాలు కేవలం ఇళ్ల నిర్మాణం మాత్రమే కాకుండా, రూ.56.91 కోట్ల వ్యయంతో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, ఎస్టీపీతో పాటు పాఠశాలలు, ఆసుపత్రి, పార్కులు, నైపుణ్యాభివృద్ధి కేంద్రం వంటి ఆధునిక వసతులతో కూడిన గేటెడ్ కమ్యూనిటీ మినీ టౌన్షిప్గా తీర్చిదిద్దామని మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఈ పక్కా ఇళ్లు లబ్ధిదారుల కుటుంబాలకు, వారి భావితరాలకు గర్వకారణంగా నిలుస్తాయని అన్నారు .

ఈ కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్ , మున్సిపల్ కమిషనర్ శేషన్న, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, 38వార్డు ఇంచార్జీ తాటికొండ బుగ్గరాముడు,తాటికొండ మహేష్ బాబు,కుమ్మరి కోటీశ్వరుడు,కల్కి రాఘవేంద్ర,మల్లయ్య,జిల్లెల్ల శ్రీరాములు,విశ్వనాథ్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాసులు, మెప్మా పీడి వెంకట దాస్, విజయ గౌరీ,సౌభాగ్య,పద్మ, జోష్న,వహిదా మరాఠీ సూరి,ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి గోవింద నాయుడు,కొమ్ము శ్రీహరి, జైలాన్ మరియు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టిడ్కో అధికారులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సొంతింటి లబ్ధి పొందిన నిరుపేదలు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వీఆర్ఏల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా: ఎమ్మెల్యే చరిత రెడ్డి

పాణ్యం సెప్టెంబరు 27 పల్లె వెలుగు : పాణ్యం,గడివేముల మండలాల గ్రామ రెవెన్యూ




సహాయకుల (వీఆర్ఏ) సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి హామీ ఇచ్చారు. కర్నూలులో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిని పాణ్యం, గడివేముల మండలాల వీఆర్ఏలు కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వేతన పెంపు, పే స్కేలు అమలు, పదోన్నతులు, నామినీ నియామకాలు, కారుణ్య నియామకాలు తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. వీఆర్ఏల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వంతో చర్చిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు నారాయణ, గడివేముల మండల అధ్యక్షుడు దైవాదినం, పాణ్యం మండల అధ్యక్షుడు ప్రసాద్తో పాటు ఆయా మండలాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

# నారిపోగు శోభారాణి

## విద్యకు, కుటుంబానికి అంకితమైన జీవితం




పోరుమామిళ్ల సెప్టెంబర్ 27 (పల్లె వెలుగు):నారిపోగు శోభారాణి నాగార్జున సాగర్‌లో జన్మించింది. తల్లి రాజమ్మ, తండ్రి లక్ష్మయ్య దంపతులకు జన్మించారు. చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, మంచితనం, విలువలతో పెరిగిన ఆమె జీవితంలో నిజాయితీ, నిబద్ధత, నమ్మకం, బాధ్యత అనే నాలుగు లక్షణాలు ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకున్నాయి.

పోరుమామిళ్లలో గిరి నగర్ లో కాపురం ఉంటున్న నారిపోగు రాయప్ప మరియమ్మల పెద్ద కుమారుడైన నారిపోగు సింహరాయులు గారి తో వివాహమైంది.విద్యపై ఉన్న ఆసక్తితో హిందీ భాషను ఎంతో ఇష్టంగా అభ్యసించిన శోభారాణి గారు, అనంతరం హిందీ ప్రైవేట్ టీచర్‌గా తన వృత్తి జీవితాన్ని కొనసాగించారు. రైల్వే కోడూరు, ముక్కవారిపల్లి ప్రాంతాల్లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులకు హిందీ విద్యను అందించారు. విద్యార్థుల పట్ల ప్రేమ, తన వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తూ మంచి ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందారు.

కుటుంబ జీవితంలో ఆమెకు ముగ్గురు పిల్లలు. పెద్ద కుమారుడు మనోజ్ సాగర్, మధ్య కుమార్తె లావణ్య, చివరి కుమారుడు భాను ప్రకాష్. తన పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ, వారికి మంచి విద్య, మంచి విలువలు అందించడానికి శ్రమించారు. తల్లిగా పిల్లల పట్ల చూపిన ప్రేమ, బాధ్యత, ఆప్యాయత ఆమె జీవితంలో ప్రత్యేకమైన అధ్యాయంగా నిలిచిపోయాయి. శోభారాణి గారి వ్యక్తిత్వంలో నిజాయితీ, నిబద్ధత, నమ్మకం, బాధ్యత ప్రధానమైన లక్షణాలు. ఏ పని చేసినా నిబద్ధతతో చేయడం, మాటకు విలువ ఇవ్వడం, తనను నమ్మినవారికి అండగా నిలవడం ఆమె స్వభావం. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు ఆమెకు పరిచయమైన వారితో ఆప్యాయంగా మెలిగేవారు.ఒక ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు జ్ఞానాన్ని పంచిన ఆమె, ఒక తల్లిగా తన పిల్లలకు జీవిత విలువలను నేర్పించారు. ఆమె జీవితం ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు, ఆమెను కలిసిన ఎంతోమంది జీవితాలను కూడా ప్రభావితం చేసింది. ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె నేర్పిన విలువలు, ఆమె చూపిన ప్రేమ, ఆమెతో గడిపిన జ్ఞాపకాలు కుటుంబ సభ్యుల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయి. ప్రతి అడుగులోనూ ఆమె మాటలు, ఆమె ఆశీస్సులు తమకు తోడుగా ఉన్నాయని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు.“అమ్మ మనతో లేకపోయినా... ఆమె నేర్పిన విలువలు మా జీవితాల్లో ఉన్నాయి.

**ఆమె జ్ఞాపకాలు మా గుండెల్లో ఉన్నాయి.**

ఆమె ప్రేమ మా వెంట ఎప్పటికీ ఉంటుంది.”నారిపోగు శోభారాణి గారి జీవితం నిజాయితీకి, నిబద్ధతకు, నమ్మకానికి, బాధ్యతకు ప్రతిరూపంగా నిలిచిపోతుంది. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నారు.

# ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సేవలు అమోఘం

**● అధ్యక్షులు పిచ్చల మల్లేశ్వర్ రెడ్డి ●**
**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విశిష్ట వ్యక్తులకు ఘనంగా సన్మానం**

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 27 పల్లె వెలుగు ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బు సమావేశంఆదివారం నాడు పట్టణంలోని రోటరీ క్లబ్బు సమావేశ మందిరంలో అధ్యక్షులు పిచ్చల మల్లేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు పిచ్చల మల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతవారం ధర్మవరంలో జరిగిన సమావేశానికి హాజరయ్యామని ఈ సందర్భంగా ఆ సమావేశంలో మన ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కార్యక్రమాల గురించి వివరించినట్లు ఆయన తెలిపారు ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కు గవర్నర్లు తదితరులు మనం చేస్తున్న సేవా కార్యక్రమాలు తదితర అంశాల గురించి పెద్దల నుండి మంచి ప్రశంసలు లభించాయన్నారు, ప్రముఖ పారిశ్రామికవేత్త రోటరీ క్లబ్ సీనియర్ రాష్ట్ర ప్రెసిడెంట్ టి ఎం సి వేణుగోపాల్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు సేవా దృక్పథంతో చేసేటివన్నీ నాడు రోటరీ క్లబ్ స్థాపించినప్పటి నుండి నేటి వరకు క్లబ్బు చేస్తున్న సేవలు అమోఘమని అదే పశీధాకొనసాగుతాయని, నేడు ముగ్గురు సన్మాన గ్రహీతలను సన్మానించడం వైద్య వృత్తిలో వారు చేసిన సేవలు అమోఘమని వారందరికీ చిరు సత్కారం చేయడం మన ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అదృష్టంగా భావించాలన్నారు.అనంతరం రోటరీ క్లబ్ సీనియర్లు విశ్రాంతి ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు వివరిస్తూ అలాగే క్లబ్బు తరపున సన్మాన గ్రహీతలు వైద్యరంగంలో





వారందరూ చేసిన సేవలు. వైద్య వృత్తిని గురించి వివరంగా వివరించారు వారిని సన్మానించుకోవడం మంచి పరిణామన్నారు . ఫాస్ట్ ప్రెసిడెంట్ దేవిశెట్టి హరీష్ బాబు మాట్లాడుతూ ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అంటే సౌత్ లోనే మంచి పేరు ప్రఖ్యాతలు లభించాయన్నారు. ఈనాడు మనం సన్మానిస్తున్న సన్మాన గ్రహీతలు వైద్య వృత్తిలో ఫార్మాసిస్టుగా అలాగే పదవి విరమణ పొందిన వారికి వారి సేవలు గుర్తించి ముగ్గురికి సన్మానం చేయడం ఇతరులకు వీరు స్ఫూర్తిగా ఉంటారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విన్నర్ విల్ సభ్యులు కూడా సన్మాన గ్రహీతలను వారు చేసిన సేవలు గురించి వివరంగా వివరించారు.అనంతరం రోటరీ క్లబ్ ఇన్నర్ విల్ సభ్యుల ఆధ్వర్యంలో బండారు పెద్ద దస్తగిరి, టీవీఎస్ ఎన్ చంద్రశేఖర్ కామిరెడ్డి జ్యోతి రాణి విశిష్ట వ్యక్తులను శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తమను సన్మానించిన రోటరీ క్లబ్ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రోటరీ క్లబ్ సెక్రెటరీ గాండ్ల చంద్రసేన పాస్ట్ ప్రెసిడెంట్ విద్యాసంస్థల అధినేత పాపి రెడ్డి క్లబ్బు సీనియర్ కెవి సుబ్బారెడ్డి బ్యాంకు బాలిరెడ్డి రోటరీ క్లబ్ సీనియర్ టీవీఎస్ సత్యనారాయణ ,మాటీవీ ప్రసాద్, రోటరీ క్లబ్ మాజీ సెక్రెటరీ బైసాని రవి ప్రకాష్, నిచ్చిన మెట్ల రామయ్య సోముల శేఖర్ రెడ్డి రేపాకుల శ్రీనివాసులు ఎమ్మెస్ నారాయణరెడ్డి శివ చంద్రారెడ్డి ,

ఇన్నర్ విల్ సభ్యులు బైసాని ఉమామహేశ్వరి, పి గీతా ప్రవల్లిక, ఎం గాయత్రీ దేవి, పి శ్రీలక్ష్మి, జి ఉషారాణి, ఎన్ అనసూయ దేవి, వై కవిత తదితరులు పాల్గొన్నారు

## బనగానపల్లెలో నూతన షాదీఖానాను ప్రారంభించిన

# మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్.

బనగానపల్లె, సెప్టెంబర్ 27,పల్లెవెలుగు



బనగానపల్లె పట్టణములో రూ.2.60 కోట్లతో నిర్మించిన షాదీఖానాను ముస్లిం సమాజానికి అంకితం చేసిన మంత్రులు. షాదీఖానా నిర్మాణానికి రూ.1.60 కోట్ల సొంత నిధులు వెచ్చించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. మరో రూ.18 లక్షల సొంత నిధులతో వంట పాత్రలు, షామియానాల సమకూర్చిన మంత్రి 2018లో మంజూరై మధ్యలో నిలిచిపోయిన షాదీఖానా నిర్మాణ పనులను పూర్తి చేయించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. విశాలమైన ఫంక్షన్ హాల్, డైనింగ్ హాల్, వధూవరుల గదులు, పార్కింగ్ సదుపాయాలతో షాదీఖానా నిర్మాణం. ముస్లిం కుటుంబాల వివాహాలు, శుభకార్యాల నిర్వహణకు అందుబాటులోకి వచ్చిన నూతన షాదీఖానా. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ముస్లిం కుటుంబాల కల సాకారం.. షాదీఖానా ప్రారంభోత్సవంతో బనగానపల్లెలో సందడి.

ముస్లిం సమాజ అవసరాలను గుర్తించి షాదీఖానా నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువచ్చినందుకు మంత్రి బీసీ జనార్ధన రెడ్డి కి ముస్లిం సమాజ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు



## మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు అర్జున్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సీపీ నేతలు



బేతంచెర్ల, పల్లె వెలుగుసెప్టెంబర్ 27: మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు బేతంచెర్ల వైఎస్ఆర్సీపీ నేతలు. బేతంచెర్ల మాజీ ఎంపీపీలు శ్రీ బుగ్గన నాగభూషణ రెడ్డి, శ్రీ బుగ్గన చంద్రారెడ్డి, మండల కన్వీనర్ తిరుమలేష్ రెడ్డి మరియు బేతంచెర్ల యూత్ ప్రెసిడెంట్ వెంకీ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్సీపీ మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సౌభాగ్య పౌడర్ విక్రయిస్తే కఠినచర్యలు.



రుద్రవరం.పల్లె వెలుగు: కల్లాపు నీటిలో కలిపే సౌభాగ్య పౌడర్ ను విక్రయిస్తే అలాంటి దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ జయప్ప తెలిపారు. ఆదివారం మండల కేంద్రం తో పాటు పలు గ్రామాలలోని కిరాణా దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన సౌభాగ్య పౌడర్ ను ఎవరు కూడా ప్రజలకు విక్రయించకూడదని అందుకు విరుద్ధంగా ఎవరైనా సౌభాగ్యపౌడర్ విక్రయిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దుకాణదారులకు తెలియజేశారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో అభివృద్ధి పనులు.




రుద్రవరం. పల్లె వెలుగు : ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహాయ సహకారాలతో చిలకలూరు గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ముళ్ళ రజాక్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చిలకలూరు గ్రామం నుంచి రుద్రవరం వెళ్లే రస్తాలో రూ 30 లక్షల ఉపాధి నిధులతో కల్వర్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే గ్రామంలోని ప్రధాన రహదారిలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ 30 లక్షలు ఎమ్మెల్యేనిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అలాగే గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం రూ 32 లక్షల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ అభివృద్ధి పనులన్నీ ఎమ్మెల్యే సహాయ సహకారాలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

## ఐటీడీపీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం: ఎస్కే గిరి



హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 27 మండలంలోని ఎల్లార్తి గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు వివిధ రకాల ప్రచార కార్యక్రమాలకు తెరతీస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేరుతో కొత్త పాలసీ తీసుకొచ్చి ఐటీడీపీ, యువగళం కార్యకర్తలకు కోట్లాది రూపాయలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని ఎస్కే గిరి ఆరోపించారు. ప్రజాధనాన్ని పార్టీ ప్రచారానికి వినియోగించడం సరికాదన్నారు.

సోషల్ మీడియాలో ఐటీడీపీ అనుకూల ఇన్‌ఫ్లుయెన్సర్లు చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు గమనించాలని, ప్రచారంలో చెబుతున్న అంశాలను వాస్తవాలతో పరిశీలించాలని ఆయన కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వ విధానాలపై ప్రజలు ప్రశ్నించాలని ఎస్కే గిరి పేర్కొన్నారు.

## సమరసత సేవా ఫౌండేషన్ మండల సమావేశం

కొలిమిగుండ్ల, పల్లె వెలుగు న్యూస్ ప్రతినిధి :- కొలిమిగుండ్ల మండలం పెట్నికోట



గ్రామంలోని శ్రీ రామాలయంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కొలిమిగుండ్ల మండల కేంద్ర కన్వీనర్ అడ్వకేట్ దస్తగిరి, మండల కేంద్ర సహ కన్వీనర్ నరసింహారెడ్డి, మండల కన్వీనర్ గోపాలకృష్ణయ్య, తుడం కొండయ్య, కొండ రామచంద్రుడు, తుడుం సిద్దయ్య, మల్ల సుంకన్న, మిద్ద రంగనాయకులు, కొమ్ము కంబగిరి, మద్దయ్య, పూజారి కంబగిరి, బళ్లారి పెద్దన్న , సుంకన్న, వెంకటేష్, వెంకట శివయ్య, రాంపులయ్య, మద్దిలేటి, రామ్ సుబ్బరాయుడు, రామ్మోహన్, మరియు మండల ధర్మ విస్తారకులు తిరుమలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలు, గ్రామస్థాయిలో సంస్థను బలోపేతం చేయడం, సమాజంలో సమరసత భావనను పెంపొందించడం తదితర అంశాలపై చర్చించడం జరిగింది.

## దేవరగట్టులో భక్తుల సందడి.. మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 27 ఆదివారం సందర్భంగా దేవరగట్టు శ్రీ మాళ





మల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మాళ మల్లేశ్వర స్వామివారికి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చనతో పాటు అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ నిర్వహించారు. భక్తులు ప్రతి మెట్టుపై కర్పూరం వెలిగిస్తూ భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు గిరిస్వామి, మనోహర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఈడిగ గోవింద్ గౌడ్

హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 27 దుదేకుల నాయకులు సులేమాన్ కుటుంబంలో



జరిగిన వివాహ వేడుకకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈడిగ గోవింద్ గౌడ్ హాజరయ్యారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో వివాహ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడిగ గోవింద్ గౌడ్ నూతన దంపతులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. నూతన దంపతులకు "షాదీ ముబారక్" తెలియజేస్తూ ఇరు కుటుంబాల వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎం. హుస్సేన్ పీరా, చినిగిసాబ్, హెడ్‌మాస్టర్ పీరానా, టీడీపీ మండల మైనారిటీ అధ్యక్షులు ముల్లా మోయిన్, బాడేసాబ్ షాషూ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివాహ వేడుకకు హాజరైన ఈడిగ గోవింద్ గౌడ్‌ను నిర్వాహకులు శాలువాతో సత్కరించి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, నాయకులు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పురాతన బావుల పరిరక్షణకు పూర్వ సంపద రక్షణ సేన కృషి

కొలిమిగుండ్ల పల్లె వెలుగు న్యూస్ రిపోర్టర్ ప్రతినిధి:- అంతరించిపోతున్న పురాతన బావులు, చారిత్రక కట్టడాలను పరిరక్షిస్తూ వాటికి పూర్వ వైభవాన్ని తీసుకురావడమే లక్ష్యంగా కొలిమిగుండ్ల పూర్వ సంపద రక్షణ సేన చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. కొలిమిగుండ్ల,మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన పురాతన బావి పరిరక్షణకు సంబంధించిన వీడియోను పూర్వ సంపద రక్షణ సేన ప్రతినిధులు అందించారు. ఈ వీడియోలో దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పురాతన బావులు, నీటి వనరులను పునరుద్ధరించడం, వాటిని భావితరాలకు అందించడం యొక్క ప్రాధాన్యతను ప్రస్తావించారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో కూడా పురాతన బావులు, చెరువులు, నీటి వనరుల పునరుద్ధరణకు ప్రజల భాగస్వామ్యం అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ స్ఫూర్తితో పూర్వ సంపద రక్షణ సేన కొలిమిగుండ్ల ప్రాంతంలో శిథిలావస్థకు చేరుతున్న పురాతన బావులు, కట్టడాలను గుర్తించి వాటిని,శుభ్రపరచడం,పునరుద్ధరించడం, చారిత్రక ఆనవాళ్లను కాపాడటం వంటి కార్యక్రమాలను చేపడుతోంది. "పూర్వ సంపదను కాపాడటం అంటే మన చరిత్రను, మన సంస్కృతిని భావితరాలకు అందించడమే" అనే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పూర్వ సంపద రక్షణ సేన ప్రతినిధులు తెలిపారు. పురాతన బావులు, కట్టడాల పరిరక్షణకు ప్రజలు కూడా ముందుకు రావాలని వారు కోరారు.

# ఐక్యత, నిబద్ధతే జర్నలిస్టులకు శ్రీరామరక్ష

- హక్కుల సాధనకు సంఘటితంగా పోరాడాలి
- అర్హులైన పాత్రికేయులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలి
- రైల్వే పాస్‌లు, పెన్షన్, ఇళ్ల స్థలాల అభివృద్ధిపై పోరాటం ఉధృతం
- యూజేఎఫ్ రాష్ట్ర స్థాయి సదస్సులో సీనియర్ పాత్రికేయులు సత్తెన్న, బసవరాజు పిలుపు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, భద్రత, సంక్షేమానికి ఐక్యత, వృత్తిపరమైన నిబద్ధతే శ్రీరామరక్ష అని సీనియర్ పాత్రికేయులు సత్తెన్న, బసవరాజు స్పష్టం చేశారు. సమాజ హితం కోసం ప్రజా సమస్యలపై గళమెత్తే జర్నలిస్టుల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఆదివారం కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ పార్కులో యునైటెడ్ జర్నలిస్ట్స్ ఫోరం (యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ అధ్యక్షతన ముఖ్య నాయకులతో రాష్ట్ర స్థాయి సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీనియర్ జర్నలిస్టులు సత్తెన్న, బసవరాజు మాట్లాడుతూ.. నిత్యం సమాజంలో సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రజా పక్షాన నిలిచే జర్నలిస్టుల సమస్యలను పాలకులు, ప్రజాప్రతినిధులు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వీడాలన్నారు. వ్యక్తిగత విభేదాలు పక్కనబెట్టి ఒకే వేదికపైకి వచ్చి పోరాడినప్పుడే సంక్షేమం సాధ్యమవుతుందని తేల్చిచెప్పారు.

**జర్నలిస్టు కాలనీని తక్షణమే ఏర్పాటు చేయాలి**

ప్రస్తుత సమాజంలో జర్నలిస్టులకు సొంత ఇల్లు అనేది తీరని కలగా మారిందని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు




ప్రభుత్వం తక్షణమే ప్రత్యేకంగా 'జర్నలిస్టు కాలనీ'ని ఏర్పాటు చేసి, గృహ స్థలాలు, పక్కా గృహ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా పారదర్శక విధానం ద్వారా అసలైన పాత్రికేయులకు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, ఒత్తిళ్లను తిప్పికొట్టేందుకు సహచరులంతా వెన్నంటి నిలవాలని, సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

భవిష్యత్ కార్యాచరణ తీర్మానాలు:

జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం దిశగా రాజీలేని పోరాటాలు సాగించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

గతంలో జర్నలిస్టులకు కేటాయించిన జగన్నాథగట్టు ఇళ్ల స్థలాల లేఅవుట్‌లో తక్షణమే అభివృద్ధి పనులు చేపట్టాలి.

జర్నలిస్టులకు నిలిచిపోయిన రైల్వే రాయితీ పాస్‌లను వెంటనే పునరుద్ధరించాలి.

60 ఏళ్లు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు నెలకు గౌరవ పెన్షన్ మంజూరు చేయాలి.

జర్నలిస్టులపై దాడులు, వేధింపుల కట్టడికి ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కమిటీని ఏర్పాటు చేయాలి.

ఈ కార్యక్రమంలో యూజేఎఫ్ గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్, కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గిలిగిత్త విజయ్ కుమార్, యు. రాజశేఖర్, నాయకులు పరమేష్, వరప్రసాద్, నాగేంద్రుడు, నజీర్, మాలిక్, దామోదరం సంజీవయ్య, వారణాసి ప్రసాద్, మధుసూదన్, రవి శంకర్ గౌడ్, వజ్రరాజు, మధు, రామకృష్ణ, శ్రీనివాసులు, గోపాల్ రాజ, మల్లికార్జున తదితర పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి జగ్గంపేట కూటమి సన్నద్ధం

**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్**



జగ్గంపేట, సెప్టెంబర్ 27 పల్లెవెలుగు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జగ్గంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి శ్రేణులు సన్నద్ధమయ్యాయి. రావులమ్మ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కూటమి క్లీన్ స్వీప్ చేయాలని పిలుపునిచ్చారు. గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తామని, కూటమి విజయం కోసం నాయకులు త్యాగాలకు సిద్ధపడాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ముద్రించిన 30 వేల పుస్తకాలను ఈ నెల 30వ తేదీ నుంచి క్లస్టర్ ఇంచార్జీలు, నాయకుల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలను ఆదేశించారు. అభ్యర్థుల ఎంపిక, పార్టీ బలోపేతం కోసం ప్రతి మండలానికి నలుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు. జగ్గంపేట మండలానికి అడపా భరత్, కిర్లంపూడికి కందుల చిట్టిబాబు, గోకవరానికి ఎస్వీఎస్ అప్పలరాజు, గండేపల్లికి మారిశెట్టి భద్రం నాయకత్వం వహిస్తారని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో మార్కెట్, ఆత్మ, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్లు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, 12 మంది క్లస్టర్ ఇంచార్జిలు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, ప్రాజెక్టుల చైర్మన్లు, సొసైటీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చాగల్లులో మహా అన్నసంతర్పణ

*-భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఆరు వేల మంది*

చాగల్లు, సెప్టెంబర్ 27 పల్లెవెలుగు



తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు నియోజకవర్గం, చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మహా అన్నసమారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రముఖ సినీ దర్శకుడు వి.వి. వినాయక్ సోదరుడు సురేంద్ర ఈ అన్నసంతర్పణను ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ప్రతి ఏడాదీ స్థానిక ప్రజల కోసం ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను వారి కుటుంబం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది పండుగను పురస్కరించుకుని పరిసర ప్రాంతాల ప్రజలందరినీ ఆహ్వానించి ఈ భారీ భోజన వసతి కల్పించారు. ఈ విశేష కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ సమన్వయకర్త తలారి వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ, సమాజంలో తోటివారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, వేలాది మందికి సురేంద్ర కుటుంబం ఇలాంటి భారీ కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఉదయం నుంచి నిర్విరామంగా సాగిన ఈ అన్నసమారాధనలో సుమారు 6,000 మందికి పైగా భక్తులు పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు. విచ్చేసిన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని స్థానిక నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లుగా మారి సేవలందించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో చాగల్లులో పండుగ వాతావరణం నెలకొంది

## కలసికట్టుగా పనిచేసి స్థానిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం

కర్నూలు సెప్టెంబర్ 27 పల్లెవెలుగు కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక ఎన్నికలలో కలిసి పనిచేసి విజయం సాధిద్దాం అని కూటమి నాయకులు అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కర్నూలు నగరంలోని పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు 22 వార్డులలో పాత కల్లూరు లోని 43, 44వ వార్డులలో ఏదో ఒకటి బిజెపికి కేటాయించాలని ఆదివారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, గౌరు వెంక రెడ్డిని వారి ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. కూటమిలో భాగంగా కల్లూరు 43, 44వ వార్డులలో ఒక వార్డు బిజెపికి కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సానుకూలంగా



స్పందిస్తూ పాణ్యం నియోజకవర్గ పరిధి 22 వార్డులను కూటమి కైవసం చేసుకునే విధంగా పనిచేసి విజయాన్ని సాధిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి యాదవ్, మీసాల గంగాధర్, తారకేశ్వర్ రెడ్డి, బి కె రవి, చామకూర నాగేంద్ర, వేముగడ్డ జనార్ధన్, పరశు రాముడు జి ఎస్ శేషన్న, జి ఎస్ ప్రకాష్ , మీసాల చిరంజీవి, ఎ విజయ్, రాంబాబు, శివ,అక్కెం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రీషియన్ల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

రాజమండ్రి, సెప్టెంబర్ 27 (పల్లెవెలుగు దినపత్రిక) ది న్యూ రాజమండ్రి ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎలక్ట్రికల్ అసోసియేషన్ 23వ కార్యవర్గ సమావేశం ఆదివారం తిలక్ రోడ్డులోని వేమాస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. రాజమహేంద్రవరం ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షుడు యాళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎలక్ట్రీషియన్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ చర్యలపై చర్చించారు.




రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు డి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్ వృత్తి అత్యంత ప్రమాదకరమైనదని, ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. శ్రీహర్రావు మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్లకు ప్రభుత్వం టూల్ కిట్లు అందించాలని, జనవరి 27ను జాతీయ ఎలక్ట్రీషియన్ డేగా గుర్తించాలని, అమరావతిలో రాష్ట్ర యూనియన్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యక్షుడు కె. పాల్‌రాజ్ మాట్లాడుతూ వృత్తిపరమైన రేట్ల విషయంలో రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి విధానం అమలయ్యేలా కృషి చేస్తామన్నారు. రాజమహేంద్రవరం ఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షుడు యాళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ టూల్ కిట్లు, బీఓసీ నుంచి అందాల్సిన క్లెయిమ్‌లు, రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తూర్పుగోదావరి జిల్లా యూనియన్ ఏర్పాటు ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పంచుకోవడంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కోలాటి సువర్ణరాజు, వైస్ ప్రెసిడెంట్ కోమండూరి గణేష్ బాబు, సెక్రటరీ పత్తి మహేష్, జాయింట్ సెక్రటరీ మరడ పరశురాం, కోశాధికారి కొండపల్లి సతీష్ కుమార్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి పోసి, గౌరవ సలహాదారులు బోడకుర్తి గోపాలకృష్ణ, పాలేపు బాలకోటి మహేశ్వరరావు, కమిటీ సభ్యులు ఈదిబిల్లి సూర్యప్రకాష్, కులపాకుల దుర్గాప్రసాద్, చీకట్ల వెంకటేశ్వరరావు, పి.ఎస్.వి. గోపాలకృష్ణ, రాష్ట్ర అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు

# ఐకానిక్ పర్యాటక కేంద్రంగా రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 27 (పల్లెవెలుగు దినపత్రిక) అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుతో రాజమహేంద్రవరానికి కొత్త శోభ రానుంది. పర్యాటక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సాస్కి (సాూాజ×-2024-25) పథకం ద్వారా రూ.94.44 కోట్లు మంజూరు చేసిందని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ తెలిపారు.



రానున్న ఐదేళ్లలో పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఎస్.ఎస్. రావత్, ఏపీ టూరిజం ఎండీ పట్టంశెట్టి రవి సుభాష్, కలెక్టర్ కీర్తి చేకూరి క్షేత్రస్థాయిలో హేవలాక్ వంతెన, పుష్కర్ ఘాట్ ప్రాంతాలను పరిశీలించారు. ప్రతిపాదిత పనులను కలెక్టర్ కీర్తి చేకూరి, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా ఫొటో ప్రదర్శన ద్వారా వారికి వివరించారు. 127 ఏళ్ల చరిత్ర ఉన్న హేవలాక్ వంతెనలోని 18 స్పాన్లను అభివృద్ధి చేసి జలపాతాలు, గాజు వంతెన, గేమింగ్ జోన్, స్పేస్ థీమ్, రైల్ మ్యూజియం, అక్వేరియం టన్నెల్, టాయ్ ట్రైన్ వంటి ఆకర్షణలు ఏర్పాటు చేయనున్నారు. పుష్కర్ ఘాట్‌ను ఆధ్యాత్మిక కేంద్రంగా, బ్రిడ్జి లంకను పర్యావరణహిత 'తపోవనం'గా అభివృద్ధి చేసి ధ్యాన, ఆయుర్వేద కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. కడియం నర్సరీలు, శెట్టిపేట, సమిశ్రగూడెం కాలువ పరిధిలో సుందరీకరణ పనులు చేపట్టనున్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పర్యాటక వసతులు పూర్తి చేసి రాజమహేంద్రవరాన్ని ఐకానిక్ గమ్యస్థానంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, సహాయ కలెక్టర్ కె. ఆదిత్య శర్మ, ఆర్డీవోలు ఆర్. శివరాముడు, కె. ఆనందరావు, పుష్కర డిప్యూటీ కలెక్టర్ మహేష్, పర్యాటక శాఖ ఆర్డీ ఎన్.వి.వి.ఎస్. మూర్తి, ఇరిగేషన్ ఎస్ఈ జి. శ్రీనివాస్ పాల్గొన్నారు

# వరుస చోరీలపై పోలీసుల దర్యాప్తు ముమ్మరం

## వృద్ధురాలి గాజుల చోరీ.. డీజీఆర్ ఆసుపత్రిలో నగదు అపహరణపై ఆధారాల సేకరణ



గిద్దలూరు, సెప్టెంబర్ 27 (పల్లెవెలుగు దినపత్రిక) మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలో చోటుచేసుకున్న రెండు చోరీ ఘటనలపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. వృద్ధురాలికి మత్తుమందు కలిపిన కూల్‌డ్రింక్ ఇచ్చి బంగారు గాజులు అపహరించిన ఘటనతో పాటు డీజీఆర్ ప్రైవేట్ ఆసుపత్రిలో మెడికల్ షాపు సొరుగులోని నగదు చోరీ ఘటనపై అర్బన్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపట్టారు. వృద్ధురాలి ఇంట్లో జరిగిన చోరీ ఘటనకు సంబంధించి క్లూస్ టీం, ఫోరెన్సిక్ బృందం సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించింది. అలాగే పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించగా దొంగతనం చేసిన యువకుడు శంకరయ్య మరియు అతని తల్లి కదలికలు కొన్ని కెమెరాల్లో రికార్డు అయినట్లు పోలీసులు గుర్తించారు. ఇదే క్రమంలో డీజీఆర్ ప్రైవేట్ ఆసుపత్రిలో దొంగతనం జరిగిన ప్రాంతాన్ని కూడా పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడి సీసీ కెమెరాల ఫుటేజ్‌తో పాటు ఇతర ఆధారాలను సేకరిస్తున్నారు. దొంగల కదలికలు, వారు వచ్చిన మార్గం, వెళ్లిన మార్గాన్ని పరిశీలిస్తూ నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి సీసీ కెమెరా ఫుటేజ్, ఫోరెన్సిక్ ఆధారాలు, ఇతర సాంకేతిక సమాచారాన్ని విశ్లేషిస్తూ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు

## పచ్చదనమే లక్ష్యంగా, మొక్కలు నాటిన అధికారులు

యానాం, సెప్టెంబర్ 27 పల్లెవెలుగు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం యానాం బీచ్ రోడ్డులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.



పర్యాటక ప్రాంతాలను పచ్చదనంతో నింపడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రీజినల్ అడ్మినిస్ట్రేటర్ శివరాజ్ మీనా పాల్గొని స్వయంగా మొక్కలు నాటారు. ఆయనతో పాటు పోలీసు శాఖ, మోటార్ వెహికల్ శాఖ, వ్యవసాయ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పర్యాటక ప్రాంతాల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. యానాంలో పర్యాటకులను ఆకర్షించే ప్రాంతాలను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు పచ్చదనం పెంపొందించడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, నాటిన మొక్కలను సంరక్షిస్తూ వాటి అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. భవిష్యత్తులో చేపట్టే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో సామాన్య ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, యువత కూడా చురుకుగా భాగస్వాములు కావాలని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

## నులిపురుగుల నివారణకు ఏర్పాట్లు పూర్తి

తాళ్లపూడి, సెప్టెంబర్ 27 పల్లెవెలుగు మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నేడు సోమవారం నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైద్యాధికారిణి డాక్టర్ పి. అన్నపూర్ణ తెలిపారు.



పిల్లల శరీరంలో చేరే నులిపురుగులు వారి శారీరక, మానసిక ఎదుగుదలను దెబ్బతీస్తాయని, వాటి నివారణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతోందని పేర్కొన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని 11 ప్రభుత్వ, 8 ప్రైవేట్ పాఠశాలలు, 25 అంగన్‌వాడీ కేంద్రాల లోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3,190 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేయనున్నట్లు వైద్యాధికారిణి వివరించారు. ఈ మాత్రలను పిల్లలు ఖచ్చితంగా ఆహారం తీసుకున్న తర్వాతే నమిలి మింగవలసి ఉంటుంది. చిన్న పిల్లలకు మాత్రం నీటితో కరిగించి తాగించాలి. వైద్య ఆరోగ్య శాఖ, పాఠశాల విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మాత్రలు వేసుకోలేని పిల్లలకు అక్టోబర్ 5న జరిగే మాప్ అప్ రోజున మాత్రలు వేస్తామని డాక్టర్ పి. అన్నపూర్ణ తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు చొరవ తీసుకుని 1-19 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఈ మాత్రలు అందేలా చూసి, జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# అహోబిలంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 27, పల్లె వెలుగు సుమారు 12 ఏళ్ల విరామం తర్వాత ఆదివారం అహోబిలంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా శ్రీ గంగమ్మ ఉత్సవం నిర్వహించారు.





వర్షాలు సక్రమంగా కురవాలని, గ్రామ ప్రజలందరికి అమ్మవారి ఆశీర్వదాలు ఉండాలని గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఈ ఉత్సవం నిర్వహించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రత్యక్షంగా పాల్గొని, అమ్మవారిని దర్శించుకోని, ప్రత్యేక పూజలు నిర్వహించి, మనసారా మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన రైతన్నలు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి మన భూములు పాడిపంటలతో కళకళలాడాలని గంగమ్మ తల్లిని కోరుకున్నా నన్నారు. అలాగే మన ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ప్రజలందరూ సుభిక్షంగా వర్ధిల్లాలని గంగమ్మ తల్లిని మనసారా వేడుకున్నానన్నారు. మన సంప్రదాయాలను, పండుగలను కాపాడుకుంటూ ముందుకు సాగడంలో ఉండే ఆనందమే వేరని ఆమె తెలిపారు. ఈ ఉత్సవంలో గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు, పిల్లలు, భక్తులు పాల్గొని గంగమ్మ తల్లి ఆశీర్వాదం పొందారు.

## అహోబిలం లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 27 పల్లె వెలుగు సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ అహోబిలం లక్ష్మీ







నరసింహ స్వామిని ఆదివారం నాడు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కుమారునితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అహోబిలం చేరుకున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు దేవస్థానం ఏవో రంగరాజు ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాలన్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారు నరసింహ స్వామిని దర్శించుకున్న ఆమెకు ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబివేణు గోపాలన్ స్వామిఅమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది రోజులుగా

## తాగునీటికి గజ్జహళ్లి గ్రామస్తుల అగచాట్లు!

*-ఆరు నెలలుగా వాటర్‌మ్యాన్‌కు జీతాలు లేవని ఆవేదన..*

*- నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజల ఇబ్బందులు*

హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 27 మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో గత తొమ్మిది రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నీటి సరఫరా నిర్వహిస్తున్న వాటర్‌మ్యాన్‌కు గత ఆరు నెలలుగా జీతాలు అందలేదని, దీంతో తాను విధులకు వెళ్లడం లేదని ఆయన తెలిపినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఫలితంగా తొమ్మిది రోజులుగా గ్రామంలో నీటి సరఫరా నిలిచిపోయిందని వారు వాపోతున్నారు. తాగునీటి సమస్యపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే వాటర్‌మ్యాన్‌కు పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

తొమ్మిది రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న తమ సమస్యను పరిష్కరించేది ఎవరు? అంటూ గజ్జహళ్లి గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఖురాన్ పఠనం పూర్తి చేసిన చిన్నారులు

## -మదర్సా ఆధ్వర్యంలో ఘన సత్కారం

యానాం, సెప్టెంబర్ 27 పల్లెవెలుగు జామియా మసీదు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మదరసా అరబియా గౌస్ ఆజం విద్యార్థులు ఖురాన్ పఠనంలో రాణిస్తున్నారు.



నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల క్రితం ప్రారంభమైన ఈ మదర్సాలో, మొహమ్మద్ గులాం ఎస్. దానీ (హాజరత్), జాయిద్ హుస్సేన్ (మౌజన్) పర్యవేక్షణలో విద్యార్థులకు ఖురాన్ పఠనంతో పాటు మతపరమైన విద్యను అందిస్తున్నారు. ఈ మదర్సాలో ఇప్పటివరకు 20 మంది విద్యార్థులు ఖురాన్ పఠనం (హదియా) పూర్తి చేయడం విశేషం. తాజాగా మరో ఇద్దరు చిన్నారులు ఖురాన్ పఠనం పూర్తి చేయడంతో వారిని మదర్సా నిర్వాహకులు, ముస్లిం పెద్దలు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా దైవ ఆదేశాలు, ఖురాన్ బోధించే సత్ప్రవర్తన, సన్మార్గంలో నడవడం వంటి విషయాలపై చిన్నారులకు అవగాహన కల్పించారు. చిన్నారులు ఖురాన్ పఠనం పట్ల ఆసక్తి చూపుతూ ముందుకు సాగడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఖురాన్ పఠనం పూర్తి చేసిన చిన్నారులను వారి కుటుంబ సభ్యులు, మదర్సా నిర్వాహకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మదర్సా నిర్వాహకులు, చిన్నారుల కుటుంబ సభ్యులు, పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com